CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

( Approved by A.I.C.T.E., New Delhi and Affiliated to Acharya Nagarjuna University, Guntur )
( Accredited by NBA , NAAC with 'A' Grade & An ISO 9001 : 2008 Certified Institution )

Event Name: **Women's DAY Celebrations**

Date: 08-03-2020




Day
BORN


INTERNATIONAL WOMEN'S DAY - 2020
CELEBRATION

CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034.
(Approved by AICTE, Affiliated to ANU)
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2008 Certified)

## మహిళా శక్తి మహనీయ శక్తి

లాం చలపతి కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

ప్రతి ఇంటిలోను మహిళా శక్తి మహనీయమైనదని, వారి ఓర్పు, కృషి, పట్టుదల వలనే దేశ వికాసం ఆధారపడి ఉందని శ్రీమతి డా॥ వి. లక్ష్మి తమ ప్రసంగంలో తెలిపారు.

ఈ నెల 8వ తేదీన తాడికొండ మండలం, లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథి గా శ్రీమతి డా॥ వి. లక్ష్మి విచ్చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తుకు కారణం మహిళలే అని, ప్రతి ఇంటిలోనూ మహిళ ప్రభావం చాలా ఉంటుందని తెలియజేసారు. అలాగే బాహ్య సౌందర్యం కన్నా అంతర్గత సౌందర్యం గొప్పదని వివరిస్తు విద్యార్థినులను మంచి ఆహారం తీసుకోవాలని తెలియచేసారు. మహిళ అనే వివక్ష చూపకుండా ఉన్నారు కాబట్టే ఈ దేశం లో ఎంతో మంది మహిళలు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియచేస్తు విద్యార్థినులు భవిష్యత్తులో ఉత్తమ దేవిలాగా సమస్యలను తమదైన శైలిలో

CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY
CHALAPATHI NAGAR, LAM, GUNTUR-522034.
(Approved by AICTE, Affiliated to ANU)
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2008 Certified)

పరిష్కరించుకుంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనుచితమైన విషయాలకు ఆకర్షితులు కాకుండా, ధైర్యంగా, నిబ్బరంగా ముందుకు సాగాలని కూడా వారు తెలియచేసారు.

చలపతి ఎడ్యుకేషన్ సొసైటి కోశాధికారి శ్రీమతి యలమంచిలి అనంత కుమారి మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవాన్ని, వివిధ రీతులలో అనేకమైన పోటీలను నిర్వహించి సుసంపన్నం చేయడం ఎంతో మెచ్చుకోదగినదని, దీని నిర్వహణలో తమ కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొనడం తమకు ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.

కళాశాల సి.ఇ.ఒ. డా॥ బి. రవీంద్రబాబు తమ ప్రసంగంలో మహిళాశక్తి అందరిలో ఉంటుందని, ప్రతీ ఒక్కరు తమ బాధ్యతలను విస్మరించకుండా నిబద్ధత కలిగి ఉండాలని విద్యార్థినిలకు తెలియ చేసారు.

అలాగే కళాశాల ప్రిన్సిపల్ డా॥ ఎమ్ చంద్రశేఖర్ తమ ఉపన్యాసంలో ప్రపంచ వ్యాప్తంగ జరిగే అభివృద్ధిలో మహిళ పాత్ర ఎంతో కీలకమైనది అని, మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు.

ఈ కార్యక్రమం చివరిలో, ముఖ్య అతిథిని సత్కరించి, జ్ఞాపికలను బహుకరించారు.

8.3.2020

Chalapathi Nagar, LAM, Guntur - 522 034, Ph : 0863-2524112, 113, Fax : 0863-2524117
E-mail : chalapathiengtech@yahoo.com, Website : www.chalapathiengg.ac.in